# కౌలు రైతులకు రైతుబంధు ఎలా సాధ్యం?

- కాంగ్రెస్ సమాధానం చెప్పాలి
- సాధ్యంకాని హామీలతో ప్రజలను మోసం చేస్తున్న రేవంత్‌రెడ్డి
- కమ్మ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

బోధన్, నవంబర్ 27: కాంగ్రెస్ పార్టీది ఓట్లు దండుకునే విధానమని, ఇందుకోసం ఆచరణ సాధ్యంకాని హామీలు ఇస్తూ.. ప్రజల్ని, రైతుల్ని గందరగోళానికి గురిచేస్తున్నదని ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత ధ్వజమెత్తారు. బోధన్ పట్టణ శివారు లోని ఎస్ఎన్ కన్వెన్షన్ హాలులో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్‌కు మద్దతుగా సోమవారం నిర్వహించిన కమ్మ ఆత్మీయ సమ్మేళనానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కౌలు రైతులు, రైతుకూలీలకు రైతుబంధు ఇస్తామని రేవంత్‌రెడ్డి చెబుతున్నారని, ఇదెలా సాధ్యమో కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా చెప్పాలని డిమాండ్‌చేశారు. ఓట్ల కోసం ఆచరణ సాధ్యంకాని హామీలు ఇస్తున్నారని విమ ర్శించారు. వ్యవసాయరంగంలో అభివృద్ధి సాధిం చిన కమ్మకులస్తుల పిల్లలు అమెరికాలోనో, హైదరా బాద్‌లోనో ఉంటున్నారని, ఎక్కువమంది తమ భూముల్ని కౌలుకు ఇస్తుంటారని చెప్పారు. దీంతో రేవంత్‌రెడ్డి విధానంతో ఇబ్బందులు ఏర్పడుతా యన్న విషయాన్ని కమ్మ కులస్తులు గ్రహించాల న్నారు. దాదాపు పూర్తికావచ్చిన రుణమాఫీ ప్రక్రి యను కాంగ్రెస్ ఆపివేయించిందని, ఎన్నికలు పూర్త యిన వెంటనే రైతుబంధు పంపిణీతోపాటు మిగిలిన రుణమాఫీని పూర్తిచేస్తామని కవిత హామీఇచ్చారు.

**కాంగ్రెస్ గెలిస్తే భూముల ధరలు పడిపోతాయ్**
**బోధన్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే షకీల్**

తెలంగాణ రాకముందు లక్షలుగా ఉన్న భూమలు ధరలు కోట్లకు పెరిగాయని, ఇందుకు వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో అమలుచేసిన రైతాంగ విధానాలే కారణ మని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అన్నారు. పొరపాటున కాంగ్రెస్ పాలన వస్తే.. రైతుల భూమలు ధరలు పడిపోతాయని, రైతులకు భరోసాను కోల్పోతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తనను మరోసారి గెలిపించాలని కమ్మ కుల స్తులను షకీల్ కోరారు.

బీఆర్ఎస్ నాయకుడు, పీఆర్‌టీయూ మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.రవికిరణ్, డీసీసీబీ డైరెక్టర్ గిర్దా వర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోగినేని నరేం ద్రబాబు, సంజీవ్‌కుమార్, సత్యవతి, కమ్మ కులా నిని చెందిన డీసీసీబీ డైరెక్టర్ గింజుపల్లి శరత్, బోధన్ కౌన్సిలర్ కామేపల్లి నాగవర్ధిని సత్యం, సర్పంచులు గోగినేని జ్యోతి నరేంద్రబాబు, బొల్లే పల్లి సుశీల, మద్దినేని శ్రీనివాస్, పల్లెంపాటి కృష్ణప్ర సాద్, శ్రీదేవి, రాములు, బోధన్ కౌన్సిలర్ కామే పల్లి నాగవర్ధిని సత్యం, సొసైటీ చైర్మన్లు దాసరి అంతయ్య, మెట్ల రవీంద్రబాబు, ఎంపీటీసీ వెంక ట్రావ్, కమ్మ కులం ప్రతినిధులు మల్లవరపు బాల స్వామి, పావులూరి శ్రీనివాస్‌రావు, ఉమమహేశ్వర రావు, కంటె సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత చొరవతో అభివృద్ధి

- ఎమ్మెల్యేగా షకీల్‌ను మరోసారి గెలిపించాలి
- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవీపేట మండలం పొతంగల్ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు

నవీపేట, నవంబర్ 27: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవతో పొతంగల్ గ్రామం అభి వృద్ధి సాధించిందని బీఆర్ఎస్ రాష్ట నాయకుడు ఆర్.రాంకిషన్‌రావు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పొతంగల్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివ రిస్తూ ప్రచారంలో పాల్గొన్నారు. మూడో సారి ఎమ్మెల్యేగా షకీల్‌ను గెలిపిస్తే ఎమ్మెల్సీ కవిత సహ కారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. సర్పంచ్ తుంగినీ రవీందర్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత సహకారంతో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. అనం తరం హన్మాన్‌ఫారం, తుంగినీ, శివతండా, శ్రీరాంతండా గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోహన్‌రావు, ఎంపీటీసీ రాజు, ఉప సర్పంచ్ వీణా నవీన్, నవీపేట సొసైటీ చైర్మన్ అబ్బన్న, డైరె క్టర్ సౌద శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు, వంజరి రాజు, మల్లయ్య, ఆర్.పోశెట్టి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**షకీల్‌ను మరోసారి గెలిపించుకుంటాం**

నవీపేట, నవంబర్27: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ ఆమేర్‌ను భారీ మెజారి టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని రాంపూర్ గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు, మహిళా సంఘాల నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటు చేసిన సమావే శంలో బీఆర్ఎస్ నాయకుడు దొంత ప్రవీణ్‌కు మార్ మాట్లాడారు. నవీపేట నుంచి తాడ్‌బిలోలి వరకు సింగిల్ బీటీ రోడ్డు డబుల్ రోడ్డు మంజూరు చేసినట్లు దొంత ప్రవీణ్‌కుమార్ తెలి పారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే షకీ ల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించాయి. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తహేర్, సర్పంచ్ దొంత రుతు కల్పణా ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ గైని లావణ్య మోహన్, పార్టీ నాయ కులు కొండపల్లి గంగాధర్, సాయిలు, ఈర్నాల గంగాధర్, మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ఎడపల్లి మండలం అంబం గ్రామంలో**

ఎడపల్లి, నవంబర్ 27 : అంబం గ్రామంలో ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. షకీల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**రెంజల్, కందకుర్తిలో..**

రెంజల్, నవంబర్ 27: మండలంలోని రెంజల్, కందకుర్తి, నీలా, ఇతర గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు.



ఎడపల్లి మండలం అంబంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ గంగా ప్రసాద్



రెంజల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

# పసలేని బీజేపీ సంకల్ప సభ.. ఆసక్తి చూపని జనం

- నడ్డా ప్రసంగం కొనసాగుతుండగానే వెళ్లిపోయిన ప్రజలు



నడ్డా ప్రసంగం కొనసాగుతుండగానే ప్రజలు వెళ్లిపోవడంతో ఖాళీ అయిన కుర్చీలు

శక్కర్‌నగర్, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బోధన్ పట్టణంలోని శక్కర్‌నగర్ క్రీడా మైదానంలో బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన సభ పసలేకుండా సాగింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాక సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. సభ సందర్భంగా వేసిన కుర్చీలు పూర్తిగా నిండలేదు. చాలా కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. కాగా, ముఖ్యవక్త నడ్డా ప్రసంగం కొనసాగుతుండగానే సభకు వచ్చిన జనం ఇంటిదారి పట్టారు. నడ్డా ప్రసంగంలో బీజేపీ హయాంలో ఏం చేస్తామని చెప్పడం కన్నా, ప్రతిపక్షాలపై దుమ్మెత్తిపోయడమే ప్రధానంగా కొనసాగింది. ప్రతిపక్షాలు ఓడిద్దాం అనే అంశంపైనే ప్రధాన ప్రసంగం కొనసాగింది. ఈ బహిరంగ సమావేశానికి సుమారు 20వేల మంది వస్తారని ఆశించినా, సగం మంది వచ్చి ఉంటారని విశ్లేషకుల అంచనా.

# ఎమ్మెల్యే షకీల్‌కు మాదిగల మద్దతు



బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేసిన మాదిగ సంఘాల నాయకులు

శక్కర్‌నగర్, నవంబర్ 27: బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్‌కు మద్దతు ప్రకటిస్తూ మాదిగ సంఘాల నాయకులు ఏకగ్రీవంగా తీర్మానిం చారు. సోమవారం బోధన్ పట్టణంలోని తెలం గాణ తాలూకా రైస్‌మిల్లర్స్ భవనంలో పలు మాదిగ సంఘాల నాయకులు సమావేశమై తీర్మానం చేశారు. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బరికుంట శ్రీనివాస్ మాదిగతోపాటు రాష్ట్ర కార్య దర్శి మల్ల సాయిలు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకారం యాదయ్య, బోధన్ ఇన్‌చార్జి డప్పుల చంద్రయ్య తదితరుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో నాయ కులు ఆకారం యాదయ్య, మల్ల సాయిలు, సర్పంచులు కోనేపల్లి సాయిలు, నిజాంపూర్ రమేశ్, రెంజల్ మండల నాయకులు లసింగారి బాలాజీ, మహేందర్, బోధన్ మండల నాయ కులు శంకర్, నర్సింహులు, గడ్డం శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం నుంచి కల్లుదుకాణాలు, బార్లు బంద్

శక్కర్‌నగర్, నవంబర్ 27: బోధన్ ఎక్సైజ్ డివి జన్ పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లు, మద్యం విక్రయాలు కొనసాగించే రెస్టారెంట్లు మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి మూసివేయాలని బోధన్ ఎక్సైజ్ సీఐ రూప్‌సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నిబంధన అమలు చేయాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

మాక్లూర్, నవంబర్ 27: విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. సీనియర్ విద్యా ర్థులు, జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలి కారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గణేశ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యా ర్థులు నృత్యం చేస్తూ అలరించారు.